వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం

హైదరాబాద్
శుక్రవారం, 19 జూలై 2024



# పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**రైతు భరోసా సమావేశ ఏర్పాట్ల పరిశీలన**

కరీంనగర్ జులై 18(వాయిస్ టుడే )రైతు భరోసా స్కీంపై ప్రజాభిప్రాయ సేకరణకు రైతు భరోసా అమలుపై ఏర్పాటు చేసిన సబ్ కమిటీ బృందం శుక్రవారం పర్యటించనున్న నేపథ్యంలో అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలో సమావేశం జరగనున్న బొమ్మకల్ బైపాస్ లోని వీ కన్వెన్షన్ హాల్లో చేపట్టిన ఏర్పాట్లను గురువారం సాయంత్రం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. వేదిక వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులకు తగిన సూచనలు చేశారు. సమావేశానికి హాజరుకానున్న రైతులు, రైతు ప్రతినిధులు, ప్రజాప్రతినిధులకు తగిన సీటింగ్ అరేంజ్మెంట్లు చేపట్టాలని ఆదేశించారు. దీంతోపాటు వీఐపీలు, ప్రెస్ వాళ్లకు లంచ్ కోసం చేపట్టిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు భరోసా పై ప్రజా సేకరణ సమావేశానికి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు, ఎంపీలు ఎమ్మెల్యేలు హాజరుకానున్నారని తెలిపారు. రైతులు, రైతు ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు ఇబ్బందులు పడకుండా అధికారులు తగిన చర్యలు తీసుకో వాలని పేర్కొన్నారు. అన్ని ఏర్పాట్లు పక్కాగా చేపట్టాలని ఆదేశించారు. ఎక్కడ ఎలాంటి లోటుపాట్లు రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ)లక్ష్మీ కిరణ్, ఆర్డిఓ కే మహేశ్వర్, ఏడీఏ రణధీర్ రెడ్డి, కరీంనగర్ రూరల్ తహసిల్దార్ నవీన్ కుమార్, వ్యవసాయ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ భూమిని కాపాడండి ...

**రాచపల్లి సాగర్ తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం హుజురాబాద్ నియోజకవర్గ ఇంఛార్జి**

**ఎమ్మార్వో కు వినతి పత్రం ఇచ్చిన దళిత నాయకులు**

జమ్మికుంట జూలై 18(వాయిస్ టుడే): పట్టణం లోని సర్వేనెంబర్ 629 లో ఉన్న ఆరు ఎకరాల ప్రభుత్వ భూమిని కాపాడి నిలువ నీడలేని నిరుపేద కుటుంబాలకు ఇవ్వాలని జమ్మికుంట తహసిల్దార్ కు వినతి పత్రం ఇచ్చిన తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం హుజరాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ రాచపల్లి సాగర్. జమ్మికుంట పట్టణంలోని సర్వే నెంబర్ 629లో ఎకరాల ప్రభుత్వ భూమిని ఒక ప్రైవేటు వ్యక్తి ఆక్రమించుకొని కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూమిని కబ్జా చేసి దర్జాగా తిరుగుతుంటే అధికారులు ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదని ఆయన అన్నారు. కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైపోతున్న ఇటు రెవెన్యూ అధికారులు గానీ అటు మున్సిపల్ అధికారులు కానీ పట్టించుకోకపోవడం దూరంగా ఉందని సాగర్ అన్నారు. వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి సర్వేనెంబర్ 629 లో ఉన్న ప్రభుత్వ భూమిని కాపాడకపోతే ఈ విషయంపై జిల్లా స్థాయి అధికారుల వరకు తీసుకువెళ్తామని ప్రభుత్వ స్థలాన్ని కాపాడే వరకు మా పోరాటం కొనసాగిస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఇప్పటికైనా అధికారులు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ భూములు కాపాడాలని లేనిపక్షంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఈ ప్రభుత్వ భూమి ఆక్రమించుకున్న ప్రైవేట్ వ్యక్తికి మద్దతు తెలుపుతున్న నాయకుల బండారం కూడా త్వరలోనే బయటపెడతామని అతనికి సహకరిస్తున్న అధికారులు కూడా రేపు ప్రజలకు సమాధానం చెప్పాలని సాగర్ ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పుల్యాల నరేష్ జిల్లా కార్యదర్శి సలిగంటి సతీష్ శనిగరపు తరుణ్ రాచపల్లి వంశీ రాచపల్లి రజిని కుమార్ ముంజాల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ సిబ్బందికి ప్రజల ప్రశంసల వెల్లువ

హుజూరాబాద్ జూలై 18(వాయిస్ టుడే): జమ్మికుంట నుంచి ఓ పిచ్చికుక్క దొరికిన వారిని దొరికినట్టు కరుస్తూ హుజురాబాద్లోకి వచ్చింది.హుజురాబాద్ లోకి చొరబడ్డ పిచ్చికుక్క నిమిషాల వ్యవధిలోనే సుమారు 50 మందిని కరిచింది.విషయం తెలుసుకున్న హుజురాబాద్ మున్సిపల్ అధికారులతో పాటు కౌన్సిలర్లు బుధవారం సాయంత్రం కుక్క బారి నుండి ప్రజలను కాపాడేందుకు తమ వంతు కర్తవ్యం నిర్వహించారు.స్థానిక బీ ఆర్ ఎస్ నేతలు మొలుగు పూర్ణచందర్,ముక్క రమేష్ రాత్రంగా ద్విచక్రవాహ నాలపై కట్టెలు పట్టుకుని తిరిగారు.కుక్క దాడిలో మరింత మంది బాధితులు కాకుండా అనుక్షణం వార్డులలో తిరుగుతూ ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేశారు.పిచ్చికుక్క ఆచూకీ కోసం రాత్రంతా రేక్కి నిర్వహించారు.ఎట్టకేలకు గురువారం వేకువజామునే కనిపించింది.మున్సిపాలిటీ సూపర్వైజర్ ప్రతాప రాజు,రమేష్,కుమార్,తెగించి కుక్కను పట్టుకునే ప్రయత్నం చేసినప్పటికీ రమేష్ కడుపుపై కరిచింది. మున్సిపల్ సానిటరీ సూపర్వైజర్ కిషన్ రావు సిబ్బందిని అప్రమత్తం చేసి.కుక్క బారి నుండి ప్రజలను కాపాడేందుకు కృషి చేసారు.చివరికి కుక్కను సిబ్బంది, ప్రజల సహాయంతో మట్టుబెట్టారు.ఈ విషయంలో సహకరించిన మున్సిపల్ కార్యవర్గానికి,అధికారులకు, సిబ్బందికి ప్రజలు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.



# ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని మరియు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను కలిసి కృతజ్ఞతలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి

జమ్మికుంట జూలై 18(వాయిస్ టుడే): ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీ నాయకత్వంలో 2004లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం నిలబెట్టుకుని రైతు రుణమాఫీ చేశారని అదే విధంగా వరంగల్ డిక్లరేషన్ సభ లో రాహుల్ గాంధీ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ మాట ఇవ్వడం జరిగింది ఈరోజు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుమల రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క అదేవిధంగా క్యాబినెట్ మంత్రులు ఇచ్చిన మాట నిలబెట్టుకొని భారత దేశ చరిత్రలోనే ఇంత పెద్ద మొత్తంలో రైతు రుణమాఫీ చేసినది ఏకైక తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అన్ని గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సర కాలంలో రుణమాఫీ కోసం రైతులను నానా రకాలుగా ఇబ్బందులకు గురిచేసింది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు వడ్డీతో సహా సుమారు 12 లక్షల మంది రైతులకు 7000 వేల కోట్ల రుణాలు చెల్లించడం చాలా ఆనందకర విషయం. ఈరోజు చేసిన రైతు రుణమాఫీతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొందని ఈ పండుగను కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ రైతులతో కలిసి జరుపుకుంటున్నారని భవిష్యత్తులో కూడా ఇదే విధంగా రైతుల వ్యవసాయ రంగ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని త్వరలోనే మిగితా రుణమాఫీ కూడా చేయడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ మార్కెట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి కాంగ్రెస్ పార్టి ప్రజాపాలన పై హర్షం వ్యక్తం చేయడం జరిగింది.





# కబ్జాదారుల నుండి ప్రభుత్వ భూమిని కాపాడి భూములు లేని నిరుపేదలకు ఇవ్వాలి

**- ఎం ఆర్ పి ఎస్ నాయకుల డిమాండ్**

జమ్మికుంట జూలై 18(వాయిస్ టుడే): జమ్మికుంట పట్టణ ప్రాంతంలోసర్వేనెంబర్ 629 లో గల ఆరు ఎకరాల ప్రభుత్వ భూమిని కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు ఆక్రమంగా ఆక్రమించుకున్నారని, నివేషన స్థలాలు లేని నిరుపేదలు కనీసం 60 గజాల స్థలాన్ని ఇవ్వాలని ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ అధికారుల చుట్టూ తిరుగుతూ దరఖాస్తులు పెట్టినప్పటికీ స్పందించని ప్రభుత్వ అధికారులు ఆరు ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నప్పటికీ స్పందించకుండా నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం విడ్డూరంగా ఉందని, వెంటనే ప్రభుత్వ అధికారులు కబ్జాకు గురైన ఆరు ఎకరాల భూమిని అర్హులైన నిరుపేదలకు పంచాలని, ఎమ్మార్పీఎస్ దళిత సంఘాల తరపున తీవ్రంగా ఖండిస్తున్నట్టు ఎమ్మార్పీఎస్ మాజీ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రేణిగుంట్ల సాగర్ అన్నారు. లేనియెడల ఈ ఉద్యమాన్ని ఎమ్మార్పీఎస్. దళిత సంఘాల తరపున రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేస్తామని. జమ్మికుంట పట్టణంలోని స్థానిక గాంధీ చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి రాష్ట్ర నాయకులు మార పెల్లి శ్రీనివాస్ మాదిగ, పర్ల పెల్లి తిరుపతి మాదిగ, ఖండే మహేందర్ మాదిగ, జూపాక సమ్మయ్య మాదిగ, శివ మాదిగ, మైస సాంబయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యతో మనస్థాపం చెంది గూడ్స్ రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య



జమ్మికుంట జూలై 18(వాయిస్ టుడే): జమ్మికుంట మండలం మడిపల్లి నివాసి అయిన గాజుల పరశు రాములు వయస్సు 43 సంవత్సరాలు కొంత కాలంగా అనారోగ్యంతో భాదపడుచు మనస్తాపం చెంది తేదీ 18-07-2024 ఉదయం జమ్మికుంట రైల్వే స్టేషన్ కి కొంత దూరంలో గూడ్స్ ట్రైన్ కిందపడి ఆత్మహత్య చేసుకొని చనిపోయినాడు అని మృతుని భార్య అనూష వ్రాసి ఇచ్చినది. మృతునికీ భార్య ఇద్దరు పిల్లలు కలరు. ఇట్టి కేసును జి.తిరుపతి ప్రభుత్వ రైల్వే పోలీస్ హెడ్ కానిస్టేబుల్ రామగుండం దర్యాప్తు చేస్తున్నారు.

# రైతులను రుణ విముక్తి చేసిన రేవంత్ రెడ్డి




జమ్మికుంట జూలై 18(వాయిస్ టుడే): కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గారంటీలో భాగంగా గురువారం రోజు హైదరాబాదులో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రి పోన్నం ప్రభాకర్ మన రాష్ట్ర మంత్రివర్గం తెలంగాణ రాష్ట్ర అధికార యంత్రాంగం తో కలిసి రైతులకు రుణమాఫీ ప్రారంభించడం జరిగింది. ప్రతి మండలానికి రైతు వేదికల వద్ద వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఒక్కసారి మాట ఇస్తే మాట తప్పరు తెలంగాణ రాష్ట్రం కోసం మాటిచ్చారు మాట నిలుపుకున్నారు రైతులకు రుణమాఫీ చేస్తానని కాంగ్రెస్ పార్టీ మాటిచ్చింది మాట నిలుపుకోవడం జరిగింది. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేసి రైతు కళ్ళల్లోనే కాకుండా రైతుల కుటుంబాల్లో ఆనందం నింపింది, జమ్మికుంట మండలం తనుగుల గ్రామంలో కాంగ్రెస్ నాయకులు అంబాల రజనీకాంత్ ఆధ్వర్యంలో తనుగుల రైతు వేదిక వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో 200 మంది రైతులు పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న రైతు రుణమాఫీ స్వాగతించి కేక్ కట్ చేసి, స్వీట్ పంపిణీ చేసి, టపాసులు కాల్చి, రేవంత్ రెడ్డి కి, బట్టి విక్రమార్క కి, పొన్నం ప్రభాకర్ కి స్థానిక నియోజక వర్గ ఇన్చార్జ్ ఒడితల ప్రణవ్ బాబు చిత్రపటాలకు పాలాభిషేకం చేయడం జరిగింది. అంతేకాక కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నుకున్నందుకు వారు సోనియాగాంధీకి రాహుల్ గాంధీకి స్థానిక నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు కి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో అంబాల రజనీకాంత్ మాట్లాడుతూ ఒక లక్ష లోపు రుణమాఫీకి అర్హులైన రైతులు బ్యాంకులో సంప్రదించి వారి పాస్ పుస్తకాలు తీసుకొని వెళ్లాలని సూచించారు అలాగే త్వరలోనే రెండు లక్షల రుణమాఫీకి కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని రైతులకు భరోసా ఇచ్చారు ఈ రైతు రుణమాఫీ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు %ూూ% మరియు %ూజుూ% లు తనుగుల సింగిల్ విండో చైర్మన్ రాజేశ్వరరావు, అధిక సంఖ్యలో రైతులు వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు మరియు స్థానిక కాంగ్రెస్ నాయకులు అంబాల రజనీకాంత్, పోసాల శ్రీనివాస్, జక్కే చంద్రమౌళి,జక్కే సమ్మయ్య ,జక్కే అశోకు ,రవి, వాసాల కుమార్ పైడిపల్లి, వెంకటేష్ గుడిశాల రఘుపతి మూల ప్రభాకర్ ,కొండయ్య , వెంకటేష్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేశిని కోటి, గాదే ప్రభాకర్, పరుశురాం రావు, నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు. రైతులు మరియు కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# తాడిచెట్టు ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ జులై18(వాయిస్ టుడే) ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన పల్లె లక్ష్మయ్య గౌడ్ గత నెలలో వృత్తిరీత్యా తాడిచెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు కాలుజారి కింద పడడం జరిగింది.గమనించిన సహచర గీత కార్మికులు కుటుంబ సభ్యులు బాధితుని హుటాహుటిన ఆసుపత్రికి తరలించడం జరిగింది. బాధితుడు చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది ఇట్టి విషయాన్ని తెలుసుకున్న సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంక్షేమ సంఘం జిల్లా రాష్ట్ర కమిటీ సభ్యులు విషయాన్ని తాడి కార్పొరేషన్ చైర్మన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం గౌడ్ లకు తెలియజేయగా స్పందించి వెంటనే,బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్, ఆదేశాల మేరకు బాధిత కుటుంబానికి బీసీ కార్పొరేషన్, ద్వారా ఇరవై ఐదు వేల రూపాయల చెక్కును పల్లె లక్ష్మయ్య భార్య పల్లె అనసూయ గౌడ్, అందజేయడం జరిగింది,ఈ సందర్భంగా మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జాగిరి అంజి గౌడ్ మాట్లాడుతూ ఆర్థిక సహాయం అందించడానికి సహకరించిన రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ బీసీ కార్పొరేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం గౌడ్ లోన్ సెక్షన్ ఆఫీసర్ పాముకుంట్ల రవీందర్ గౌడ్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు,ఈ కార్యక్రమంలో ఎలిగేడు బీసీ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్,సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు వేగోళం శంకర్ గౌడ్ , జిల్లా ఉపాధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు గడ్డం అనిల్ గౌడ్, ఎలిగేడు మండల అధ్యక్షులు పల్లెర్ల వెంకటేష్ గౌడ్ , సుల్తానాబాద్ మండల అధ్యక్షులు బండారు లక్ష్మణ్ గౌడ్, మానకొండూరు మండల అధ్యక్షులు నేరెళ్ళ శంకర్ గౌడ్ లు పాల్గొన్నారు..

# అన్నదాతల కళ్ళలో ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ వర్షం లో బైక్ ర్యాలీ**

**రైతుల పెన్నిధి సీఎం రేవంత్ రెడ్డి**




పెద్దపెల్లి జిల్లా సుల్తానాబాద్ జూలై18(వాయిస్ టుడే) అన్నదాతల కళ్ళల్లో ఆనందం చూడడమే ప్రజా ప్రభుత్వ కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మినుపాల ప్రకాష్ రావు ,అంతటి అన్నయ్య గౌడ్, సాయిరి మహేందర్ లు అన్నారు,రెండు లక్షల రైతు రుణమాఫీ చేయడం సంతోషమని, కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ రాజ్యంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల రూపాయల రుణమాఫీ అమలు చేయడం రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగిన కార్యక్రమం అని కొనియాడారు. దేశానికి అన్నం పెట్టే రైతున్న అప్పుల ఊబి నుండి ఆశల సాగు క్షేత్రం వైపు నడిపించే ఒక బహత్తర సాహసం రైతు రుణమాఫీ పథకం అని అన్నారు. రైతన్నల కష్టాలు తీర్చడానికి అహర్నిశలు శ్రమిస్తున్న పెద్దపెల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ఆధ్వర్యంలో రైతుల కళ్ళల్లో ఆనందాన్ని నింపిన ప్రభుత్వానికి రైతుల పక్షాన , కృతజ్ఞతలు తెలిపారు. భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా పట్టణంలోని శాస్త్రి నగర్ దేవాలయం నుండి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించి పురవీధుల గుండా బైక్ ర్యాలీ చేపట్టి స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద స్వీట్లు పంపిణీ చేశారు. బిఆర్ఎస్ పార్టీ పదేళ్లలో చేయని పని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఆరు నెలలు గడవకముందే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం గర్వించదగ్గ విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దన్నాయక్ దామోదర్ రావు, టౌన్ ప్రెసిడెంట్ వేగోళం అబ్బయ్య గౌడ్, పన్నాల రాములు చిలుక సతీష్, అమీరిశెట్టి రాజలింగం, రఫిక్, పులి వెంకటేశం ,చక్రధర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..